## విదేశీమారకం నిర్వహణ చట్టం, 1999 - విదేశీ ప్రయాణం

## ఎ.పి.(డిఐఆర్ సిరీస్) సర్క్యులర్ నం. 19 (అక్టోబర్ 30, 2000)

## భారతీయ రిజర్వు బ్యాంకు

## విదేశీ మారక నియంత్రణ విభాగం

## కేంద్ర కార్యాలయం, ముంబాయి - 400 001

ఎ.పి. (డిఐఆర్ సిరీస్) సర్క్యులర్ నం. 19

అక్టోబర్ 30, 2000

విదేశీమారకంలో అధీకృత డీలర్‌లందరికీ

మహాశయా,

**విదేశీమారక నిర్వహణ చట్టం, 1999-విదేశీ ప్రయాణం**

అధీకృత డీలర్‌లు, విదేశీమారక నిర్వహణ (కరెంట్ ఖాతా లావాదేవీలు) నియమావళి, 2000కు సంభందించి భారత ప్రభుత్వ ప్రకటన నెం. జిఎస్ ఆర్. 381 (ఇ) తేది మే 3, 2000ను గమనించండి. ఈ ప్రకటన ప్రకారం, కొన్ని కరెంట్ ఖాతా లావాదేవీల కోసం విదేశీ మారకాన్ని తీసుకోడాన్ని నిషేధించడమైంది. మరికొన్ని లావాదేవీల మీద ఆంక్షలు విధించడం జరిగింది. నియమం-5 ప్రకారం, ప్రకటనలోని షెడ్యూల్ -3లో పేర్కొన్న లావాదేవీలకు రిజర్వు బ్యాంకు నుంచి పూర్వ ఆమోదం కావాలి. తదనుగుణంగా అదికృత డీలర్‌లు, విదేశీ ప్రయాణం కోసం విదేశీమారకం విడుదల దరఖాస్తులకు సంబంధించినంత వరకు ఈ సర్క్యులర్ అనుబంధంలోని ఆదేశాలను పాటించవచ్చు.

2. అనుబంధంలోని ఆదేశాలను, భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వశాఖ పైన పేర్కొన్న ప్రకటన తేది మే 3, 2000న ప్రకటించిన నియమావళితో కలిపి చదవాలి.

3. మే 3, 2000వ తేదీనాటి భారత ప్రభుత్వ ప్రకటన సం. జిఎస్ఆర్. 381 (ఇ)లోని నియమం (2), క్లాజు (బి) ప్రకారం, “డ్రాయల్” (తీసుకోవడం)లో అంతర్జాతీయ క్రెడిట్ కార్డులు, అంతర్జాతీయ డెబిట్ కార్డులు, ఎటిఎమ్ కార్డులు మొదలైనవాటి వినియోగం కలిసి ఉంటుంది. అందువల్ల, ఈ కార్డుల వినియోగం, ప్రకటన పరిధిలో విధించిన ఆంక్షలకు లోబడి ఉంటుందని స్పష్టం చేయడమైంది. అంతేకాకుండా విదేశీమారక నిర్వహణ చట్టం, 1999 సెక్షన్ 2లోని

క్లాజు (హెచ్) ప్రకారం, "కరెన్సీ" పరిధిలోకి, ఇతని అంశాలతోపాటు, అంతర్జాతీయ క్రెడిట్ కార్డులు కూడా వస్తాయి. రిజర్వు బ్యాంకు కూడా తన ప్రకటన సం. ఫెమ 15/ఆర్.బి-2000 తేది. మే 3, 2000 ద్వారా ఎటిఎమ్ కార్డులను మరియు డెబిట్ కార్డ్‌లనూ "కరెన్సీ"గా ప్రకటించింది. తదనుగుణంగా, క్రెడిట్ కార్డులు ఎటిఎమ్ కార్డులు, డెబిట్ కార్డులు మొదలైనవాటి ద్వారా చేసిన చెల్లింపులు విభిన్న పద్ధతుల ద్వారా చేసిన చెల్లింపులుగా ఉంటాయి. చట్టం పరిధిలోని అన్ని నియమనిబంధనలూ జారీ చేసిన ఆదేశాలూ క్రెడిట్ కార్డులు, ఎటిఎమ్ కార్డులు, డెబిట్ కార్డులు మొదలైనవాటికి కూడా వర్తిస్తాయి.

4. ఒక వ్యక్తి ప్రయివేట్ సందర్శన కాని ప్రయాణం నిమిత్తం విదేశానికి వెళుతున్నట్లయితే, అలాంటి ప్రయాణంకోసం అమ్మిన విదేశీమారకం మొత్తాన్ని అధీకృత డీలర్‌లు, ప్రయాణికుడి పాస్ పోర్ట్ మీద ఎండార్స్ చేయడం తప్పని సరికాదు అని స్పష్టం చేయడమైంది. అయితే, ప్రయివేట్ సందర్శన నిమత్తం అంటే మౌలిక ప్రయాణ కోటా (బిటిక్యు) ను వినియోగించుకొనే ప్రయాణికులకు విదేశీమారకాన్ని అమ్మిన సందర్భంలో, అధీకృత డీలర్ స్టాంపు, తేదీ, సంతకంతో ప్రయాణికుడి పాస్‌పోర్ట్ మీద తప్పని సరిగా ఎండార్స్ చేయవలసి ఉంటుంది.

**5. అడ్వాన్స్ రెమిటెన్స్**

విదేశీ మారకం విడుదలను అనుమతించదగిన ఏదయినా కరెంట్ ఖాతా లావాదేవీ నిమిత్తం అడ్వాన్స్ రెమిటెన్స్ నిమిత్తం, యుఎస్ $ 25,000/- లేదా తత్సమానమైన మొత్తానికి మించకూండా అధికృత డీలరులు విడుదల చేయవచ్చు. యుఎస్ $ 25000/- లేదా తత్సమానమైన మొత్తానికి మించినట్లయితే, భారతదేశం వెలుపల ఉన్న అంతర్జాతీయ ఖ్యాతిగల బ్యాంకు కౌంటర్- గ్యారంటీ మీద గారంటీ జారీ చేసి ఉన్నట్లయితే, భారతదేశంలోని అధికృతడీలర్ నుంచి గ్యారంటీ లేదా భారతదేశం వెలుపల ఉన్న అంతర్జాతీయ ఖ్యాతిగల బ్యాంకు నుంచి గ్యారంటీని విదేశీ బెనిఫిషియరి నుండి పొందాలి. కాంట్రాక్టు లేదా ఒప్పందం పరిధిలో తన బాధ్యతలను, అడ్వాన్స్ రెమిటెన్స్ వల్ల ప్రయోజనం పొందే వ్యక్తి నెరవేర్చుకున్నాడో లేదో కూడా అధీకృత డీలర్ పరిశీలించాలి.

6.ఈ సర్క్యులర్ అనుబంధంలో ఉన్న ఆదేశాలు, విదేశీ మారక నియంత్రణ మాన్యువల్ (1993 సంపుటం), అధ్యాయం 8, భాగం ఎ లోని దాని అనుబంధాలు 1,2,4లో ఉన్న సూచనలను అధిగమిస్తాయి.

7.ఈ సర్క్యులర్ లోని విషయాలను అధీకృత డీలర్‌లు తమకు సంబంధించినవారి దృష్టికి తీసుకువెళ్లాలి.

8. ఈ సర్క్యులర్ ఉన్న ఆదేశాలను, విదేశీమారక నిర్వహణ చట్టం, 1999 (42 ఆఫ్ 1999), సెక్షన్ 10 (4), సెక్షన్ 11(1) పరిధిలో జారీ చేయడమైంది. ఈ ఆదేశాలపట్ల ఏదయినా ఉల్లంఘన లేదా వీటిని పాటించకపోవడం అనేది ఈ చట్టం పరిధిలో నిర్ణయించిన జరిమానాలకు లోబడి ఉంటుంది.

మీ విశ్వసనీయులు

(కె.జె. ఉదేషి)

చీఫ్ జనరల్ మేనేజర్

-----------------------------------------------------------------

**అనుబంధం**

**విదేశీ ప్రయాణం**

**ఎ.1 సాధారణం**

విదేశీ ప్రయాణంకోసం, భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తులకు విదేశీమారకం విడుదల చేయడానికి అధీకృత డీలర్‌లు, విదేశీమారక నిర్వహణ చట్టం, 1999, సెక్షన్ 5లో భారత ప్రభుత్వం రూపొందించిన నియమావళికి లోబడి వ్యవహరించాలి. ప్రభుత్వ ప్రకటన నం. జిఎస్ఆర్ 381 (ఇ) తేది మే 03, 2000, నియమం 3లోని అంశం (బి) ప్రకారం, నేపాల్, భూటాన్‌ల ప్రయాణానికి విదేశీ మారకం విడుదలను అనుమతించడం జరగదు. ప్రకటనలోని షెడ్యూల్ 3లో నిర్ధారించినట్లుగా, కొన్ని పరిమితులకు మించిన విదేశీ మారకం విడుదలకు, రిజర్వ్‌బ్యాంకు నుంచి ముందుగా ఆమోదం పొందాలి. ప్రభుత్వ ప్రకటన, షెడ్యూల్ 3లో నిర్ధారించినట్లుగా, కొన్ని పరిమితులను మించిన విదేశీ మారకం విడుదలకు, రిజర్వు బ్యాంకు నుంచి ముందుగా ఆమోదం పొందాలి. ప్రభుత్వ ప్రకటన, షెడ్యూల్ 3లో నిర్ణయించిన పరిమితులకు మించిన విదేశీ మారకం విడుదల కోసం వచ్చిన దరఖాస్తులన్నిటినీ దరఖాస్తు దారు పనిచేస్తున్న / నివసిస్తున్న ప్రాంతంలోని విదేశీమారకం నియంత్రణ విభాగంకు చెందిన ప్రాంతీయ కార్యాలయానికి పంపాలి.

**ఎ.2 మారకం అమ్మకం**

ఎ) రిజర్వు బ్యాంకు/ భారత ప్రభుత్వం అనుమతులు/ఆమోదాలు జారీ చేసిన సందర్భంలో, అనుమతి / ఆమోదం మీద పేర్కొన్న మాన్యత (కాలం) లోపల విదేశీమారకాన్ని అమ్మవలసి ఉంటుంది. ఈ అమ్మకాన్ని అనుమతి / ఆమోదం వెనకవైపు ఎండార్స్ చేయవలసి ఉంటుంది.

బి) ప్రయాణికుడు, ప్రయివేట్ సందర్శనకు కాకుండా ఇతర ప్రయోజనం కోసం విదేశానికి వెళుతున్నప్పుడు, విదేశీ ప్రయాణంకోసం అమ్మిన విదేశీమారకాన్ని అధీకృత డీలర్‌లు, ప్రయాణికుడి పాస్‌పోర్ట్ మీద ఎండార్స్ చేయవలసిన అవసరంలేదు. ప్రయివేట్ సందర్శన నిమిత్తం విదేశీమారకాన్ని అమ్మినప్పుడు, అధికృత డీలర్ స్టాంపు, తేది, సంతకంతో ప్రయాణికుడి పాస్‌పోర్ట్ మీద తప్పనిసరిగా ఎండార్స్ చేయవలసి ఉంటుంది.

**గమనిక**

ఎ. ప్రయాణికుడు కోరినట్లయితే, అధికృతడీలర్‌లు, ప్రయివేట్ సందర్శనకాకుండా ఇతర ప్రయోజనం కోసం, విదేశీ ప్రయాణానికి అమ్మిన విదేశీమారకం వివరాలను తమ స్టాంపు, సంతకంతో రికార్డు చేయవచ్చు.

బి. తల్లితండ్రుల పాస్‌పోర్ట్‌మీద అబ్బాయి/అమ్మాయి ప్రయాణిస్తున్నట్లయితే, జాయింట్ పాస్‌ఫోర్ట్ మీద ఎండార్స్ చేయవలసి ఉంటుంది.

సి. ట్రావెలర్స్ చెక్కులు జారీ చేస్తున్నప్పుడు, అధీకృత అధికారి సమక్షంలో ప్రయాణికుడు చెక్కుల మీద సంతకం చేయాలి. ట్రావెలర్స్ చెక్కుల వసూలకోసం కొనుగోలుదారు అకనాలెడ్జ్‌మెంట్‌ను తగిన రీతిలో నిర్వహించాలి.

డి. ప్రయాణికుడికి అమ్ముతున్న మొత్తం విదేశీ మారకంలో, కింద సూచించిన పరిమితుల వరకు విదేశీ కరెన్సీ నోట్లు, నాణేల రూపంలో మారకాన్ని అమ్మవలసి ఉంటుంది.

| | | |
|---|---|---|
| 1. | ఇరాక్, లిబియా, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, రష్యన్ ఫెడరేషన్, ఇతర స్వతంత్ర రాజ్యాలు కామన్వెల్త్ రిపబ్లిక్‌లకు తప్ప ఇతర దేశాలకు వెళుతున్న ప్రయాణికులు | యుఎస్ $ 500 /లేదా తత్సమానమైన మొత్తానికి మించని మొత్తం |
| 2. | ఇరాక్, లిబియా దేశాలకు వెళుతున్న ప్రయాణికులు | యుఎస్ $ 5000 /లేదా తత్సమానమైన మొత్తానికి మించని మొత్తం |

| | | |
|---|---|---|
| 3. | ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, రష్యన్ ఫెడరేషన్, ఇతర స్వతంత్ర రాజ్యాల కామన్వెల్త్ రిపబ్లిక్‌లకు వెళుతున్న ప్రయాణికులు | పూర్తి మారకాన్ని విడుదల చేయడం. |

ఇ. విదేశీ ప్రయాణానికి విదేశీమారకం అమ్మకానికి సంబంధించిన ఎ2 ఫారాలను, అధీకృత వ్యక్తులు తమ అంతర్గత అడిటర్‌ల పరిశీలన నిమిత్తం సంబంధిత పత్రాలు ఒక సంవత్సరకాలంపాటు అట్టిపెట్టి ఉంచాలి.

ఎ.3 విదేశానికి వెళ్లిన తరవాత అస్వస్థతకు లోనయిన వ్యక్తికి కూడా భారత ప్రభుత్వ ప్రకటన సం. జిఎస్ఆర్. 381 (ఇ), తేదీ మే 3, 2000 నియమం 5 ప్రకారం, భారతదేశం వెలుపల వైద్య చికిత్స నిమిత్తం విదేశీ మారకాన్ని విడుదల చేయవచ్చు.

**ఎ.4. సాంస్కృతిక పర్యటనలు**

సాంస్కృతిక ప్రయోజనాల నిమిత్తం, విదేశాలలో పర్యటనలు చేపట్టాలనుకొనే నాట్య బృందాలు, కళాకారులు మొదలైనవారు తమ విదేశీమారకం అవసరాలకు సంబంధించిన సిఫార్సు కోసం భారత ప్రభుత్వం, మానవ వనరుల వికాస మంత్రిత్వ శాఖ (విద్యా, సాంస్కృతిక శాఖ)కు దరఖాస్తు చేసుకోవాలి. మంత్రిత్వశాఖ మంజూరు మీద అందులో సూచించిన మేరకు షరతులకు లోబడి అధీకృత డీలర్‌లు విదేశీమారకాన్ని విడుదల చేయవచ్చు.

**ఎ.5. వ్యక్తిగత (ప్రయివేట్) సందర్శనలు**

ఏదయినా ప్రయోజనం నిమిత్తం, భారతదేశం వెలుపల ప్రయాణం కోసం విదేశీమారకాన్ని వినియోగించుకొంటున్న వ్యక్తికి ప్రయివేట్ సందర్శన కోసం కూడా విదేశీ మారకాన్ని విడుదల చేయవచ్చు.

**ఎ. 6. కొన్ని కేసులలో విదేశీ మారకం వినియోగానికి సంబంధించి అనుక్రమ చర్య**

అంచనాల ప్రాతిపదిక మీద ఉదాహరణకు, విదేశాలలో వైద్య చికిత్స లేదా వైద్య పరీక్ష మొదలైనవాటికోసం అధీకృత డీలర్, విదేశీ మారకాన్ని విడుదల చేసినప్పుడు, అధీకృత డీలర్ అనుక్రమచర్య చేపట్టి, వాస్తవ ఖర్చులకు సంబంధించిన వివరాలను భారతదేశానికి తిరిగివచ్చిన 15 రోజులలోపల విదేశీమారకాన్ని విడుదల చేసిన అధీకృత డీలర్ శాఖకు దరఖాస్తుదారు తప్పని సరిగా సమర్పించేట్లు చూడాలి. సముచితమైన సమయంలోపల

వివరాలను సమర్పించకపోతే ఆ విషయాన్ని దరఖాస్తుదారు నివసిస్తున్న ప్రాంతం పరిధిలోని రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి నివేదించవలసి ఉంటుంది.

**ఎ 7 విదేశీ మారకం సమర్పణ (సరెండర్) కాలం**

ఏదయినా ప్రయోజనం కోసం కొనుగోలు చేసిన విదేశీ మారకాన్ని ఫెమ 1999 నిబంధనలకు లేదా దాని పరిధిలో చేసిన నియమ నిబంధనలకు లోబడి విదేశీమారకం కొనుగోలుకు లేదా సంపాదనకు అనుమతించిన ప్రయోజనానికి లేదా వారెవరయినా ఇతర ప్రయోజనాలకు వినియోగించకపోతే, ఆ విదేశీ మారకాన్ని లేదా దానిలో వినియోగించని భాగాన్ని, దాన్ని కొనుగోలు చేసిన తేదీ నుంచి 60 రోజుల లోపల అధీకృత వ్యక్తికి తిరిగి సమర్పించవలసి ఉంటుంది. (చూడండి ప్రకటన సం. ఫెమ 9/2000-ఆర్.బి. తేది మే 3, 2000).

గమనికః 60 రోజుల తరవాత విదేవీ మారకాన్ని తిరిగి సమర్పించడానికి ఒక వ్యక్తి, అధీకృత వ్యక్తి దగ్గరికి వచ్చినప్పుడు, నిర్ణీత 60 రోజుల గడువు అయిపోయిందనే కారణంతో విదేశీమారకాన్ని కొనుగోలు చేయడానికి అధీకృత వ్యక్తి తిరస్కరించకూడదు.

**ఎ. 8 ఖర్చుకాని విదేశీ మారకం**

ఒక ప్రయాణికుడు, భారతదేశానికి తిరిగి తీసుకొనివచ్చిన ఖర్చుకాని విదేశీ మారకాన్ని, ఆ మారకం కరెన్సీ నోట్ల రూపంలో ఉన్నట్లయితే ప్రయాణికుడు తిరిగి వచ్చిన తేదీ నుంచి 90 రోజులు లోపల రూపాయలలో చెల్లింపు మీదట అధీకృత వ్యక్తికి తిరిగి సమర్పించవలసి ఉంటుంది. ఆ విదేశీమారకం, ట్రావెలర్స్ చెక్కులు రూపంలో ఉన్నట్లయితే, తిరిగి వచ్చిన 180 రోజుల లోపల వాటిని అధీకృత వ్యక్తికి తిరిగి సమర్పించవలసి ఉంటుంది. వెనక్కుతీసుకు వచ్చిన విదేశీ మారకాన్ని, పైన పేర్కొన్న కాలంలో తన తదుపరి విదేశీ పర్యటన కోసం ప్రయాణికుడు వినియోగించుకోవచ్చు. అయితే, తిరిగి వస్తున్న ప్రయాణికుడు, మొత్తం యు ఎస్ $ 2000 వరకు విదేశీ కరెన్సీ, ట్రావెలర్స్ చెక్కులను మరియు నోట్లనూ ఏ విధమైన గరిష్ఠ పరిమితి లేకుండా విదేశీ నాణేలును తనతో ఉంచుకోవచ్చు. (చూడండి. ప్రకటన సం. ఫెమ 11/2000 ఆర్‌బి. తేది మే 3, 2000). ఆ విధంగా ఉంచుకొన్న విదేశీ మారకాన్ని తన తదుపరి విదేశీ పర్యటనకు ప్రయాణికుడు వినియోగించుకోవచ్చు.

గమనికః నిర్ణీత కాలం తరవాత విదేశీమారకాన్ని తిరిగి సమర్పించడానికి ఒక వ్యక్తి, అధీకృత

వ్యక్తి దగ్గరికి వచ్చినప్పుడు, నిర్ణీత కాలం ముగిసి పోయిందనే కారణంతో అధీకృతవ్యక్తి, విదేశీమారకాన్ని కొనుగోలు చేయడానికి తిరస్కరించకూడదు.

### ఎ.9 పర్యటన ఏర్పాట్లు మొదలైన వాటి కోసం రెమిటెన్స్‌లు

1. తాను సందర్శించాలనుకొన్న దేశాలలో తన హోటల్ వసతి, పర్యటన ఏర్పాట్లు మొదలైనవాటి కోసం ప్రయాణికుడు అభ్యర్థన మేరకు సముచితమైన పరిమితి వరకు అధీకృత డీలర్‌లు, విదేశీ మారకాన్ని రెమిట్ చేయవచ్చు. అయితే, ఆ మారకం, అమలులో ఉన్న నియమ నిబంధనలకూ ఆదేశాలకూ అనుగుణంగా (వ్యక్తిగత (ప్రయివేట్) విదేశీ ప్రయాణం కోసం తీసుకొన్న విదేశీ మారకంతో సహా) అధీకృత వ్యక్తి నుంచి ప్రయాణికుడు కొనుగోలు చేసిన విదేశీమారకం లోనిది అయిఉండాలి.
2. భారత దేశం నుంచి వచ్చే ప్రయాణికుల కోసం హోటల్ వసతులు సమకూర్చడానికి లేదా ఇతర పర్యటన ఏర్పట్లు చేయడానికి విదేశాల్లోని హోటళ్లు/ఏజెంట్ల మొదలైనవారితో అనుసంధాన ఏర్పాట్లుగల భారతదేశంలోని ఏజెంట్ల అభ్యర్థన మేరకు అధీకృత డీలర్‌లు, రెమిటెన్స్‌లు చేయవచ్చు. అయితే అమలులో ఉన్న నియమ నిబంధనలకూ ఆదేశాలకూ అనుగుణంగానే సంబంధిత ప్రయాణికుడు, అధీకృత వ్యక్తి నుంచి (విదేశంలో ప్రయివేట్ ప్రయాణం కోసం తీసుకొన్న విదేశీమారకంతో సహా) కొనుగోలు చేసిన విదేశీమారకం నుంచే అలాంటి రెమిటెన్స్ చేయడం జరుగుతూ ఉందని అధీకృత డీలర్‌సంతృప్తి పడాలి.
3. భారతదేశం నుంచి వచ్చే ప్రయాణికుల కోసం హోటల్‌వసతి సమకూర్చేడానికి లేదా ఇతర పర్యటన ఏర్పాట్లు చేయడానికి విదేశంలోని హోటళ్లు/ఏజెంట్లు మొదలైనవారితో అనుసంధాన ఏర్పాట్లుగల భారతదేశంలోని ఏజెంట్ల పేరుతో అధీకృత డీలర్, విదేశీ కరెన్సీ ఖాతాలు తెరవవచ్చు. అయితే

   ఎ. ఖాతాలకు క్రెడిట్‌లు, కింది వాటిని డిపాజిట్ చేయడం ద్వారా జరగాలి.

   i. ప్రయాణికుల నుంచి విదేశీమారకంలో చేసిన వసూళ్లు.

   ii. బుకింగ్స్/పర్యటన ఏర్పాట్లు మొదలైనవాటిని రద్దుచేయడం వల్ల వచ్చిన రిఫండ్లు.

   బి. విదేశీమారకంలో డెబిట్‌లు, పైన (2) లో పేర్కొన్న ప్రకారం, భారతదేశం వెలుపల హోటల్ వసతి, పర్యటన ఏర్పాట్లు మొదలైనవాటి కోసం చెల్లింపులు చేయడానికి అయి ఉండాలి.

### ఎ. 10. రూపాయలలో చెల్లింపు

విదేశీ ప్రయాణం (ప్రయివేట్ సందర్శన లేదా మరేదయినా ప్రయోజనంకోసం) కోసం విదేశీమారకం అమ్మకం మీద రూ. 50,000 వరకు (యాభైవేల రూపాయలవరకు మాత్రం) అధీకృత డీలర్‌లు, నగదులో చెల్లింపును అంగీకరించవచ్చు. విదేశీమారకం అమ్మకం రూ. 50,000/-లకు సమానమైన మొత్తాన్ని మించినప్పుడు, చెల్లింపును (1) దరఖాస్తుదారు జారిచేసిన తన బ్యాంకు ఖాతా మీద రాసిన క్రాస్ చేసిన చెక్కు లేదా (2) దరఖాస్తు దారు సందర్శనను స్పాన్సర్ చేస్తున్న సంస్థ/కంపెనీ బ్యాంకు ఖాతా మీద క్రాస్ చేసిన చెక్కు లేదా (3) బ్యాంకర్స్ చెక్కు/ పే ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మాత్రమే స్వీకరించవలసి ఉంటుంది.

**గమనిక:** ఒక ప్రయాణానికి/ సందర్శనకు ఒకసారికాని అంతకుమించికాని తీసుకొన్న విదేశీ మారకానికి రూపాయి సరిసమానమైన మొత్తం రూ. 50,000లకు మించినట్లయితే, ఆ మొత్తాన్ని పైన వివరించినట్లుగా చెక్కు లేదా డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలసి ఉంటుంది.